విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 23, ఏప్రిల్ 2025

జర్నలిస్టుల సమస్యల
పరిష్కారానికి కృషి చేస్తా

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్‌లు ఇవ్వాలి

ఏపీయూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి.సుబ్బారావు..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ఏపీయూడబ్ల్యూజె జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రామకృష్ణ పిజి కాలేజీ ఆడిటోరియం నందు మంత్రి ఫరూక్ ను ఘనంగా సన్మానించారు. ఏపీయూడ బ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి.సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను వివరించారు. మంత్రి ఫరూక్ జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. జర్నలిస్టులు పేదవారని, వారికి ఇంటి స్థలాలతో పాటు అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇచ్చేందుకు, జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని, నంద్యాలలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు తగిన స్థలాన్ని కేటాయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏపీయుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాం సుందర్ లాల్ మాట్లాడుతూ నంద్యాల జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం ఇవ్వాలని మంత్రి ఫరూక్ ను కోరారు. స్థలం కేటాయిస్తే తన వంతుగా ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల విరాళాన్ని ఆయన ప్రకటించారు. అనంతరం మంత్రి ఫరూక్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ భాష, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు, సీనియర్ పాత్రికేయులు జనార్దన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,ఏపీయూడబ్ల్యుజే కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాస గౌడ్, ఐజెయు నాయకులు నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, మద్దిలేటి, పాత్రికేయులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యాంసుందర్ లాల్, వాసు, నాగేంద్ర, సుబ్బయ్యలను రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు సన్మానించారు.

నిరుపేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

విశాలాంధ్ర - బనగానపల్లె : ముఖ్యమంత్రి సహాయనిధి అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పాలిట వరంగా మారిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బనగానపల్లె పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 21మంది బాధితులకు రూ.34 లక్షల విలువైన చెక్కులు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తోం దన్నారు. నిరుపేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉంటుంద న్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నేడు రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

పుట్ట గొడుగుల్లా
వాటర్ సర్వీసింగ్ సెంటర్లు

స్వేచ్ఛగా పంచాయితీ నీటి వాడకం

నీటి కోసం అవస్థలు పడుతున్న ప్రజలు

మామూళ్ల మత్తులో అధికారులు

విశాలాంధ్ర - గడివేముల : వేసవి కాలంలో నీటి కోసం గంటల తరబడి నిరీక్షించి నీటిని పొందే తరుణంలో గడివేముల గ్రామంలో కొంతమంది వ్యాపారాల పేరుతో ఇష్టానుసారంగా నీటిని వాడుకుని పంచాయతీకి ఎగనామం పెడుతూ అక్రమంగా జోబులు నింపుకుంటున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడనె ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఒకపక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేసవికాలంలో నీటి సమస్య తలెత్తకుండా నీటి వాడకాన్ని తగ్గించడంతోపాటు అత్యవసరమైతే తప్ప నీటిని వృధా కాకుండా ప్రజలకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ నీటిని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని లక్షలు వేచించి బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నప్పటికీ వాటిని విస్మరించి వ్యాపారవేత్తలు ఇష్టానుసారంగా నీటిని వాడుకుంటూ వృధా చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం మామూళ్లకు అలవాటు పడి వాటి వైపు కన్నెత్తి కూడా చూడడం లేదనె గుసగుసలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రమైన గడివేములలో అనుమతులు లేకుండా అనేకమంది చిన్న, మధ్య, భారీ వాహనలకు వాటర్ సర్వీసింగ్ సెంటర్లు నెలకొలు పుకొని పంచాయతీ నీటిని వాడుకుంటున్న ఇష్టానుసారంగా నీటిని వృధా చేస్తున్న సంబంధిత అధికారులు మా త్రం చోద్యం చూడటం విడ్డూరంగా ఉంది. వీరు ఇష్టానుసారంగా మోటర్లు వేసు కుని కుళాయిలకు నీటిని వాడటంతో ఎగువ ప్రాంతంలో ఉన్న ప్రజలకు నీటి సరఫరా అంద రిని ద్రాక్షలా మారిందని ప్రజలు వాపోతున్నారు. పల్లపు ప్రాంతాల్లో ఉన్న కాలనీ ప్రజలు నీటి కోసం కళ్ళల్లో వత్తులు వేసుకొని తమ పనుల సైతం వదులుకొని గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి దాపరించాయాన్ని ఆయా కాలనీలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కొలయిల నీటితో వాటర్ సర్వీసింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న పట్టించుకోని అధికారులు అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అసలె వేసవికాలం కావడంతో పంచాయతీ కుళాయిల ద్వారా గ్రామంలో నీటి సరఫరా అంతంత మాత్రమే ఉన్నాయని, వాటర్ సర్వీసింగ్ సెంటర్లకు మాత్రం పుష్కలంగా నీరు వస్తుండడం అధికారుల పనీతీరుకు నిదర్శనమని, వాస్తవానికి వాటర్ సర్వీసింగ్ సెంటర్ల నిర్వాహకులు బోరు వేసుకొని ఆ బోరు ద్వారా వచ్చే నీటితో సర్వీస్ సెంటర్లను నిర్వహించుకోవలసి ఉండగా గడివేముల గ్రామంలో మాత్రం అందుకు విరుద్ధంగా గ్రామ పంచాయితీ కొళాయి నీటిని అక్రమంగా వాడుకుంటూ జోబులు నింపుకుంటూ పంచాయతీకి భారీ గండి కొడుతున్నారనె విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంటిపన్ను కొళాయి పన్ను చెల్లించాలని ఇంటింటికి తిరిగి వసులు చేస్తున్న అధికారులకు అక్రమంగా నీటిని వాడుతూ జోబులు నింపుకుంటున్న వాటర్ సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకులను మాత్రం చూసించుడనట్లు వ్యవహరించడం అధికారుల పనితిరు అర్థమవుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, అక్రమ నీటి వాడక వ్యాపార దుకాణాలపై ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకొని పల్లపు ప్రాంతాల్లో ఇబ్బందులు పడుతున్న కాలనీలకు సకాలంలో నీరు అందేలాగా చూసి గ్రామ పంచాయతీ నీటి వాడకాన్ని వృధా కాకుండా కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు వేడుకుంటున్నారు. ఈఅక్రమ నీటి నీటి వాడకం పై అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

పొంచి ఉన్న ప్రమాదం..
ఉరితాడుల్లా విద్యుత్ తీగలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని గుంపురమానుదిన్నె బైపాస్ రహదారి వెంట ఉన్నటువంటి విద్యుత్ తీగలు అతి తక్కువ ఎత్తులో ఉండడం వల్ల పెను ప్రమాదం పొంచి ఉన్నదని గ్రామస్తులు తెలియజేశారు. గాలి వాన పెనుగాలులు వీచినప్పుడు విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగులుకొని షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు వ్యాపిస్తూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నదని పేర్కొన్నారు. గ్రామానికి సంబంధించి వ్యవసాయ పనుల నిమిత్తం పంటకోత మిషన్లు, ఆర్వెస్టర్లు, చైన్ మిషన్లు, బోర్వెల్ బండ్లు మరియు పశుగ్రాసం ట్రాక్టర్ల ద్వారా తోలుకోవాలన్న ఎక్కడ విద్యుత్ తీగలు తగులుతాయోనని భయాందోళనతో పాటు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిపారు. ఎక్కడ విద్యుత్ ప్రమాదం ఏర్పడుతుందోనని తరచూ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజులు తొలగించి విద్యుత్ సరఫరాను నిలిపివేసి బైపాస్ వద్ద దాటుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని గ్రామస్తులు అన్నారు. రాత్రి సమయంలో గానీ కొత్త వ్యక్తులు గాని భారీ వాహనాలు బైపాస్ వెంట ప్రయాణిస్తే పెను ప్రమాదం సంభవించే ఆస్కారం ఉందని అన్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తక్కువ ఎత్తులో ఉన్నటువంటి విద్యుత్ తీగలను సవరించి ప్రమాదం జరగకముందే అప్రమత్తం కావాలని తగిన చర్యలు తీసుకోవాలని గుంపురమాను దిన్నే గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.

హాస్టల్ భవనాన్ని పూర్తి చేయాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణ శివారులో ఉన్న డంప్ యాడ్ పక్కన పెండింగ్‌లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ హాస్టల్ భవనాన్ని పూర్తి చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ హాస్టల్ భవనాని స్థానిక విద్యార్థులతో కలిసి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గురుకుల రెసిడెన్షియల్ నిర్మాణం చేపట్టగా, అధికారం కోల్పోయిన అనంతరం ఆ భవనాన్ని పెండింగ్ పెట్టడం వలన నేడు ఆ భవనం తాగుబోతులకు నిలయంగా మారిందని వారు మండిపడ్డారు. తక్షణమే మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పందించి జూన్ లో తరగతులు ప్రారంభం లోపు భవనాన్ని పూర్తి చేసి భవనాని అందుబాటు లోకి తీసుకురావాలనరు. నాయకులు శశిధర్ రెడీ,చందు,సురేంద్ర,మధుర్, స్వామి, చంద, మతేష్,సురేంద్ర, బ్రహ్మం, సునీల్, బబ్లు,రమేష్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహార పక్షోత్సవంపై అవగాహన

విశాలాంధ్ర-అవుకు : మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్లు శివమ్మ, పావనిల ఆధ్వర్యంలో గర్భవతులకు, తల్లులకు, బాలింతలకు పౌష్టికాహారం పక్షోత్సవం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ ఉమామహేశ్వరమ్మ, సిహెచ్సి సూపరిండెంట్ డాక్టర్ అభినయ్, పీహెచ్సీ వైద్యుడు డాక్టర్ నవీన్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, పౌష్టికాహారంతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు మల్లీశ్వరి, వరలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చింతలచెరువు గ్రామానికి చెందిన విశ్రాంత బిఎస్ఫ్ జవాను నరసింహులు (45) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మంగళవారం బిఎస్ఎఫ్ 42వ బెటాలియన్ కమాండెంట్ రవిరంజన్ ఆదేశాలతో ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ జవాన్లు మృతదేహంపై పుష్పగుంచం వుంచి గౌరవ వందనం చేసారు. అనంతరం గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి ఘన నివాళులు అర్పించారు.అంతిమయాత్రలో పాడె మోసారు. కార్యక్రమంలో హెచ్‌సి వెంకటరెడ్డి,ఎక్స్ సర్వీస్‌మెన్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరంగయ్య,సభ్యులు చాందుబాష, నాగరాజు, బివినాయుడు, బిఎస్ఎఫ్ జవాన్లు,పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

పిట్ట కొంచెం.. కూత గణం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పిట్ట కొంచెం కూత గణం అన్నట్టుగా కోవెలకుంట్ల పట్టణంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్లో ఎల్కేజీ చదువుతున్న విద్యార్థి విశ్వక్ రామ్ కుమార్ రాష్ట్రస్థాయి పోటీలలో వంద మీటర్ రన్నింగ్ పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించి స్కూల్ కు మంచి పేరు తెచ్చినందుకు ప్రిన్సిపల్ గీతా సిస్టర్ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెన్నైలో ఈనెల 20వ తేదీన రాజా రతినం స్టేడియంలో లిటిల్ ఛాంపియన్షిప్ కిడ్స్ రన్ పోటీలలో విశ్వక్ రామ్ కుమార్ 100 మీటర్స్ రన్నింగ్ పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సంపాదించాడు.అనంతరం ప్రిన్సిపాల్ సిస్టర్ గీతా చిన్నప్పటినుంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వాళ్ళ కావాల్సిన గమ్యానికి చేరుకోవడానికి నా సపోర్ట్ ఎప్పుడు వాళ్ళకి వెంట ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్ హర్ష , ఓబులేసు, తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

విశాలాంధ్ర-అవుకు: మంగళవారం జరగవలసిన మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు జరగవలసిన మండల సర్వసభ్య సమావేశము కోరం లేక వాయిదా పడిందని అన్నారు. ఈ సమావేశాన్ని బుధవారానికి వాయిదా వేసినట్లు తెలిపారు.

లోక కళ్యాణార్థం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శ్రీశైలం : శ్రీశైలం మహా క్షేత్రంలో దేవస్థానం వారు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ పరివార దేవత మూర్తులైన కుమారస్వామికి నందీశ్వరునికి బయలు వీరభద్ర స్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్కారీ సేవగా నిర్వహించే ఈ సేవలు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ క్షేత్ర అభివృద్ధి భక్తుల్లో ఆధ్యాత్మిక చింతను పెంపొందించేందుకు దేవతమూర్తులకు ఇష్టమైన తిథి వార నక్షత్రపు రోజుల్లో ఈ పూజలను దేవస్థానం వారి నిర్వహిస్తారు. అందులో భాగంగా ప్రతి మంగళవారం త్రయోదశి రోజున నందీశ్వరునికి మంగళవారము కృత్తిక నక్షత్రము షష్టి తిథి రోజున కుమారస్వామికి ప్రతి మంగళవారము అమావాస్య రోజు బయలువీరభద్ర స్వామికి షోడశోపచార పూజలు అభిషేకాలు అర్చక స్వాములు సాంప్రదాయ సర్కారీ సేవక దేవస్థానం వారు నిర్వహించడం జరుగుతుంది.

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల సమస్యను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - బనగానపల్లె : అటవీశాఖలో పనిచేస్తున్న - ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ సమస్యలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం బనగానపల్లె లోని క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందించారు.

ఎమ్మెల్యేను కలిసిన సీఐ దస్తగిరి బాబు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : సిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దస్తగిరి బాబు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియని కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ దస్తగిరి బాబుకు అభినందనలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందించాలని సూచించారు. ప్రజలందరితో అనుకూలంగా ఫ్రెండ్లీ పోలీస్ లాగా ఉండాలని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచించారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - డోన్ : వాహన యజమానులు రోడ్డు నిబంధనలు పాటించాలని పట్టణ ఎస్ఐ నాగరాజు అన్నారు. మంగళవారం గాంధీ సర్కిల్ ల్లో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు.మైనర్లు ప్రమాదాలకు కారణమైతే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు. అదేవిదంగా ప్రతి ఒక్కరు లైసెన్సు పొందాలని, వాహనానికి అన్ని పత్రాలు, ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. అనంతరం సరైన పత్రాలు లేని వాహన యజమానులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నాగరాజు, జిలాని,సుధాకర్, భాస్కర్, కావేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని మూడురాళ్ళపల్లె గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పల్లకి ఉత్సవం మంగళవారం అత్యంత వైభవంగా చేసారు.శ్రావణ నక్షత్రం సందర్భంగా ఆలయంలో గ్రామస్థులు,వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున చేరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఉభయ దాతలు డి. వనిపెంట సర్పంచ్ రేనాటి బాలీశ్వరరెడ్డి దంపతులు,కుటుంబ సభ్యులచే శ్రీ వెంకటేశ్వర స్వామీ కళ్యాణం అత్యంత కమనీయంగా నిర్వహించారు. అనంతరం పల్లకి ఉత్సవం నిర్వహించారు.వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో పులి ఓబులరెడ్డి,సుదర్శన్‌రెడ్డి,రామనరసింహారెడ్డి,చంద్ర ఓబులరెడ్డి,నరసింహారెడ్డి,మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య చికిత్సలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామాలలో సంచార వైద్య చికిత్స 104 వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి ఇమ్రాన్ కోరారు. మండలంలోని మూడురాళ్ళపల్లె గ్రామంలో సంచార వైద్య చికిత్స శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేసారు. దీర్ఘకాల వ్యాధులైన బిపి,సుగర్ ఉన్నవారికి నెల రోజులపాటు సరిపడ మందులను అందజేయడం జరుగుతుందని వైద్యులు తెలియజేసారు. అనంతరం వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పి చంద్రకళ,ఏఎన్ఎం వేదమణి,ఆశా కార్యకర్త వరలక్ష్మి లు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకం వల్ల సుస్థిర ఆదాయం

విశాలాంధ్ర - శిరివెళ్ల : ఉపాధి హామీ పథకం ద్వారా 2025-26 ఆర్థిక సం.నకు సంబంధించి వంద శాతం సబ్సిడీ కింద సన్న చిన్న కారు రైతుల పొలాల యందు పండ్ల తోటల పెంపకం పెంపకాన్ని ప్రోత్సహించాలని ఆయా గ్రామాల సచివాలయ వ్యవసాయ విలేజ్ అసిస్టెంట్లు వ్యవసాయ విస్తరణ సిబ్బందినీ ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప ఆదేశించారు. పండ్ల తోటల పెంపకంపై ఉద్యానవన శాఖ మండల అధికారి దివ్య అధ్యక్షతన మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఉద్యానవన పథకం క్రింద మామిడి,మునగ,నిమ్మ, కొబ్బరి,మల్లె,గులాబి,చిని,అల్ల నేరడు డ్రాగన్ ఫ్రూట్,దానిమ్మ, ఆయిల్ పామ్,, ఆపిల్ బీబెర్,తదితర 18 రకాల పండ్ల తోటలు పెంచుకోవడానికి ఆసక్తిగల రైతులను ఎంపిక చేయాలని తెలియజేసారు. 5 ఎకరాల లోపు పొలం ,ఉపాధి జాబ్ కార్డు కల్గి ఉండాలని పేర్కొన్నారు. ఆయా సచివాలయ పరిధిలో ఉన్న రైతు సేవకేంద్ర పరిధి లో వివిధ రకాల కూరగాయల సాగు కు సంబంధించిన సబ్సిడీ గురించి రైతులకు తెలియజేసి 125. ఎకరాలలో పండ్ల తోటల పెంపకం చేపట్టేలా ప్రోత్సహించాలని ఎంపీడీవో ఆదేశించారు. ఈ సమావేశం నందు మండల హార్టికల్చర్ అసిస్టెంట్స్, ఏపిఓ రామ సుబ్బయ్య,జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్స్ వి హెచ్ ఏ, విఏఏలు, ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బందిపాల్గొన్నారు.

ఉద్యమాల ఫలితమే మెగా డీఎస్సీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఏఐవైఎఫ్ ఉద్యమాల ఫలితమే మెగా డీఎస్సీ అని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి.నాగ రాముడు పేర్కొన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా చేసిన పోరాట ఫలితమే మెగా డీఎస్సీ అని, వయోపరిమితి 44 నుంచి 47 సంవత్సరాలకు పెంచాలనీ, డీఎస్సీ పరీక్ష కాలవ్యవధిని 90రోజులకు పెంచాలనీ నాగరాముడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఏఐవైఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులను ఐక్యం చేసి అనేక పోరాటాలు చేయడం ద్వారానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల సాధ్యమైందని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ ను అఖిల భారత యువజన సమాఖ్యగా స్వాగతిస్తున్నామని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు అన్నారు. పిఈటి పోస్టుల సంఖ్య పెంచాలని, పరీక్ష గడువు తక్కువ కాలం ఉండటం వలన అభ్యర్థుల ఆందోళన చెందుతున్నారని, కనీసం 70 నుంచి 90 రోజుల వరకు సమయం ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ మరింత పోరాటానికి శ్రీకారం చుదుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రవి, విష్ణు, పాములేటి తదితరులు పాల్గొన్నారు.

మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది

విశాలాంధ్ర - వెలుగోడు : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల, మన శరీరాన్ని అదుపాజ్ఞలో ఉంచుకొని, క్రమశిక్షణతో ఆహార నియమాలు పాటించడంతో మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని వైద్యులు అన్నారు. పట్టణంలోని శ్రీమతి రోకియా బి దర్గా దగ్గర మంగళవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు శాంతిరాం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్లచే ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు.వైద్యులు 170 మందిని పరీక్షించారు. వారిలో 12 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్‌కు రెఫర్ చేశారు. కార్డియాలజీకి సంబంధించిన ముగ్గురిని ఆపరేషన్ కు రెఫర్ చేశారు. బీపీ షుగర్ రోగులు ఎక్కువగా ఉన్నారని వైద్యులు పేర్కొన్నారు. ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. టిడిపి సీనియర్ నాయకులు అమీర్ హంజా,మాజీ గ్రంథాలయ శాఖ డైరెక్టర్ హిదాయత్ అలీ ఖాన్, మోమిన్ రసూల్,మండ్ల శంకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతో భూమిని కాపాడుకుందాం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పర్యావరణ పరిరక్షణతో భూమిని కాపాడుకుందాం అని ఆపుస్మ నియోజకవర్గ అధ్యక్షులు అమీర్ భాషా అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రజ్ఞ హైస్కూల్లో మంగళవారం ప్రపంచ ధరణి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అమీర్ భాష మాట్లాడుతూ నేల తల్లిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజంను నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. ప్రధానోపా ధ్యాయుడు భాష, మద్దిలేటి, కృష్ణయ్య, మాధవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

సోషలిస్టు రాజ్య నిర్మాత కామ్రేడ్ లెనిన్

స్టాంపుల కొరతను అరికట్టాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఆదోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తరచుగా స్టాంపుల కొరత రోజురోజుకు అధికమవుతున్నాయని మంగళవారం సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు సిపిఐ, ఏపీ రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి అనంతరం సబ్ రిజిస్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సిపిఐ పట్టణ, మండల కార్యదర్శిలు సుదర్శన్, కల్లు బావిరాజు, ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి మదిరి ఎల్లప్ప, కౌలు రైతు సంఘం జిల్లా నాయకుడు సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గంగన్న, పెద్దకడబూరు మండల కార్యదర్శి వీరేష్, మద్దికేర మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ స్టాంపుల కొరతతో అధిక ధరలను వెచ్చించి కొనాల్సిన పరిస్థితి ఆదోని నియోజకవర్గం రైతులు, ప్రజలకు ఉందన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్లు నిత్యం ప్రదక్షిణలు చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. సబ్ రిజిస్టర్ ఆక్ట్ ప్రకారం డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ ఉంటేనే తప్ప కార్యాలయంలో ప్రవేశించరాదని ఉందని సబ్ రిజిస్టర్ ఏమి చేస్తున్నారని నిలదీశారు. ఆదోని ప్రజలతోపాటు చుట్టుపక్కల మండలాల ప్రజలు కూడా ఆదోని సబ్ రిజిస్టర్ రావడం గమనార్హం. అధిక ధరలకు స్టాంపుల అమ్మడాన్ని కట్టడి చేయాలంటే పుష్కలంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో స్టాంపులు కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. కార్యక్రమంలో నగేష్, మాజీ సర్పంచ్ హనుమంతు, చిన్న పెండేకల్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రపంచ కార్మిక కర్షక నేత కామ్రేడ్ వ్లాదిమిర్ లెనిన్ చేసిన పోరాటాలు ప్రపంచ కార్మిక పోరాటాలకు గొప్ప స్ఫూర్తి అని సీపీఐ సీనియర్ నాయకుల కె.జగన్నాథం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.లెనిన్ బాబు,సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్పలు కొనియాడారు. మంగళవారం సీపీఐ కార్యాలయం లెనిన్ 155 వ జయంతి సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన లెనిన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక పోరాటాలను నిర్మించడంలో లెనిన్ కృషి ఎనలేనిదని అన్నారు. కార్మిక నియంతృత్వంలో అసలైన కమ్యూనిజనికి దారులు వేయడానికి నడుం బిగించారని అన్నారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతుల మధ్య ఐక్య సంఘటనను లెనిన్ ప్రతిపాదించడం జరిగిందని, సామ్రాజ్యవాద దోపిడీ తీవ్రం అయ్యే కొలది, దోపిడీకి గురయ్యే పీడిత ప్రజలే కార్మిక వర్గ స్వభావం సంతరించుకుంటారని, వారే ప్రజాతంత్ర హక్కుల కోసం పోరాడుతారని అన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు శ్రీనివాసరావు, మహేష్,కార్యవర్గసభ్యులు సురేష్,ఈశ్వర్,నల్లన్న ,నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,ఓర్వకల్లు మండల కార్యదర్శి రమేష్,ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి శివ,భీముడు,రాముడు, మహిళా సమాఖ్య నాయకురాలు కోటమ్మ, మహిళలు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పత్తికొండ : ప్రథమ సోషలిస్ట్ రాజ్య నిర్మాత కామ్రేడ్ వి.ఐ.లెనిన్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా, పత్తికొండలో స్థానిక చదువుల రామయ్య భవనంలో కామ్రేడ్ వి.ఐ.లెనిన్ 155వ జయంతి వేడుకలను సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు కామ్రేడ్ లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పి.రామచంద్రయ్య మాట్లాడుతూ రష్యాలో 1917లో జరిగిన అక్టోబర్ విప్లవానికి లెనిన్ సారథి అని, సోషలిస్టు సమాజ నిర్మాణానికి పునాదులు వేశారన్నారు. కామ్రేడ్ లెనిన్ విప్లవ కార్మికోద్యమాన్ని నిర్మించి, తొలి కార్మిక వర్గ రాజ్యం ఆవిర్భవించేందుకు కృషి చేశారన్నారు. పార్టీ శ్రేణులు కామ్రేడ్ లెనిన్ ను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్ప, మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, సురేంద్ర కుమార్, తిమ్మయ్య, ప్రజా సంఘాల నాయకులు నెట్టికంటయ్య, హనుమేష్, నాగిరెడ్డి, మద్దిలేటి, లక్ష్మన్న, భగవాన్, ఉరుకుందు, నాగరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సహజ వనరుల దోపిడీ కొరకే యుద్ధాలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రకృతి సహజ వనరుల దోపిడీ కొరకే యుద్ధాలు జరుగుతున్నాయని, దేశములో ఆదివాసీయూలపై జరుగుతున్న అమాణీయమైన యుద్ధం ఇందుకు ఉదాహరణ అని ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక నాయకులు తెలిపారు. మంగళవారం సోషలిస్టు సమాజ నిర్మాత లెనిన్ 155వ జయంతి సందర్భంగా సీ ఆర్ భవన్‌లో సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణా రెడ్డి అధ్యక్షతన లెనిన్ - సోషలిజం అనే అంశంపై వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజాభ్యుదయ సంఘం నాయకులు శ్రీనివాసులు, విరసం నాయకులు పీనాకపాని ,ఎస్ డీ పీఐ నాయకులు ఫాజిల్ దేశాయ్ తదితరులు ప్రసంగించారు. ముందుగా కామ్రేడ్ లె నిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మధ్యభారత దేశములో సహజ వనరుల దోపిడీ కొరకు ఆదివాసీలపై జరుగుతున్న హింసను నిలిపివేయాలన్నారు. ఆపరేషన్ కగార్ యుద్ధాన్ని తక్షణమే నిలిపివేసి శాంతి చర్చ లకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు.వక్ఫ్ సవరణ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు, మైనారిటీ ఆస్తులపై ప్రభుత్వ పె త్తనము నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు బస్తి పాడు రామకృషారెడ్డి,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే దళితుల అభివృద్ధి

విశాలాంధ్ర - కోడుమూరు : సీఎం చంద్రబాబు నాయుడుతోనే దళితుల అభివృద్ధి సాధ్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పట్టణంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలతో కాసేపు సమావే శమయ్యారు. ఈ సందర్భంగా కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బి.భాగ్యరత్న ఆధ్వర్యంలో ఎంఎస్పి జిల్లా నాయకులు ఆంధ్రయ్య మాదిగ,ఎమ్మిగనూరు కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు కె.రాజు మాదిగ,నగేష్ మాదిగలు కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డిని పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మాదిగ సామాజిక వర్గం తరపున కూటమి ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో.. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండడంతో ఎస్సీ వర్గీకరణకు మార్గం సుగమం అయిందన్నారు. నాడు,నేడు రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఏకైక వ్యక్తిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు టిడిపి సీనియర్ నాయకులు కె.హేమాద్రిరెడ్డి, మాజీ సర్పంచులు సిబిలత,కేఈ.రాంబాబు,మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కె.మధుసూదన్ రెడ్డి,కుర్ని వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ తెలిపారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో అశోక ఉమెన్స్ కాలేజ్ యాజమాన్యంరూ.12.64 లక్షలు, ఏపి స్టేట్ వేర్ హౌస్ కార్యాలయ అధికారులు రూ.6.71 లక్షల ఆస్తి పన్నులను అదనపు కమిషనర్‌కి అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ మొండి బకాయిలతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను ముందస్తు చెల్లింపులపై వర్తింపజేస్తున్న 5శాతం రాయితీ, బకాయి వడ్డీలపై 50శాతం మాఫీలను పన్నుదారులు సద్వినియోగం చేసుకునే విధంగా అధికార యంత్రాంగంతో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామన్నారు. అపార్ట్మెంట్‌ల వారీగా, మొండి బకాయిదారుల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి, పన్ను వసూళ్లకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.13.77 కోట్లు ఆస్తి పన్ను వసూలు అయిందని, గత ఏడాదితో పోల్చుకుంటే 19శాతం మెరుగ్గా పన్నులు వసూలు అయిన్నట్లు వెల్లడించారు. పన్నుదారులు సైతం రాయితీలను వినియోగించుకొని, ఏప్రిల్ 30లోపు పన్నులను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని అదనపు కమిషనర్ పేర్కొన్నారు. ఆర్ఓ జునైద్, ఆర్ఐ మన్సూర్, స్పెషల్ ఆఫీసర్ ఖలీల్ నూర్ అహ్మద్‌లు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ల వద్ద అపరిశుభ్రంగా ఉండరాదు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలోని అన్న క్యాంటీన్ల వద్ద అపరిశుభ్ర వాతావరణం ఉండరాదని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పాత బస్టాండ్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ.. అన్న క్యాంటీన్‌లలో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మెనూ ప్రకారం ప్రకారం భోజనం అందించాలని, అన్న క్యాంటీన్‌లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించామని పేర్కొన్నారు. అంతకన్నా ముందు ఆయన ఛత్రీబాగ్, పాతబస్తీ, ఎన్ఆర్ పేట, తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.

ఏఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సభ్యులు జగన్నాథంకు సన్మానం

విశాలాంధ్ర - కర్నూలు : ఏఐకెఎస్ జాతీయ సమితి సభ్యులుగా ఎన్నిక ఏఐకెఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథంను మంగళవారం సీఆర్ భవన్‌లో పార్టీ నాయకులు సన్మానం చేశారు. ఏప్రిల్ 15,16,17న తమిళనాడు రాష్ట్రంలో నాగ పట్టణంలో ఏఐకెఎస్ జాతీయ మహాసభలో జాతీయ సమితి సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి ,సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లెనిన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ,రైతు సంఘం సీనియర్ నాయకులు పుల్లన్న, దొడ్డిపాడు మహమ్మద్ భాష, ఓర్వకల్లు మండల కార్యదర్శి రమేష్ , ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు ,డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మహేష్, నాయకులు జగన్నాథంకు శాలువ ,పూలమాలలతో సన్మానించారు.

ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలంపియాడ్ పరీక్షా పోటీలలో కర్నూలు నగరంలోని శ్రీరామ నగర్ శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చాటారని ఏజీఎం సురేశ్ మంగళవారం తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఒలంపియాడే పరీక్షలలో తమ విద్యార్థులు 173 మంది ప్రతిభ చాటారన్నారు. ఈ సందర్భంగా సందర్భంగా మొదటి బహుమతి క్రింద మూడొ తరగతి చెందిన ఎం.భార్గవికి లెనోవా టాబ్ను అందించారు. ఇద్దరు రెండొ బహుమతిని, ముగ్గురు మూడొ బహుమతిని, ముగ్గురు నాలుగో బహుమతిని, ముగ్గురు ఐదో బహుమతిని సొంతం చేసుకున్నారు. ఆర్ఐ వెంకటేశ్వర్లు పాల్గొని కన్సొలేశన్ ప్రైజులు, గోల్డ్ మెడల్, మెరిడ్ సర్టిఫికేట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొఆర్డినేటర్ రమణయ్య, ప్రిన్సిపాల్ అన్నపూర్ణమ్మ, అకడమిక్ డీన్ లోకేశ్వరరెడ్డి, ఉపాధ్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

హాజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : మంగళవారం ఉదయం కర్నూలు పట్టణం నందు కింగ్ మార్కెట్ దగ్గర ఉన్న ఈడెన్ గార్డెన్ కమ్యూనిటీ హాల్ నందు హజ్ యాత్రకుకు వెళ్ళే యాత్రికులకు వ్యాక్సినేషన్ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.పి.శాంతికళ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హజ్ యాత్రికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన టీకాలను వేయించి సర్టిఫికేట్ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం నందు జిల్లా వ్యాదినిరోదక టీకాల అధికారి డాక్టర్ వై.నాగప్రసాద్ బాబు, డిస్ట్రిక్ట్ ఎపిడమాలజిస్ట్ వేణుగోపాల్,పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,ఆరోగ్య పర్యవేక్షకులు శివకుమార్, స్టాఫ్ నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రుద్రగౌడ్‌కు సోమన్న పుస్తకాలు బహుకరణ

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కంబదహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు డా.గద్వాల సోమన్న తాను రచించిన 67, 68 పుస్తకాలు "సూక్తి చంద్రిక, పూలసజ్జ" ప్రముఖ రాజకీయ వేత్త, జన నేత శ్రీ రుద్ర గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయవంత్, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో మంగళవారం అందజేశారు. అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు పద్మావతి పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి రుద్ర గౌడ్ హాజరవ్వడం విశేషం. అనతి కాల వ్యవధిలో 70పుస్తకాలు రచించిన కవి గద్వాల సోమన్న అవిరళ కృషిని అందరూ ప్రశంసించి,అభినందించారు.

ముమ్మరంగా ఉపాధి పనులు కల్పించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వేసవిలో ముమ్మరంగా ఉపాధి పనులు కల్పించాలని,ఏప్రిల్, మే, జూన్ మాసాల్లోనే 90శాతం లక్ష్యాలను సాధించే విధంగా పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపీడీవోలను ఆదేశించారు. మంగళవారం ఉపాధి హామీ, హౌసింగ్, గ్రామ, వార్డు సచివాలయాల సర్వీసెస్ అంశాలపై జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీవోలు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి ఉపాధి హామీ కింద ఈ సమయంలో ఎక్కువగా పనులు కల్పిస్తే కూలీలకు ప్రయోజనం ఉంటుందన్నారు. కోడుమూరు,ఓర్వకల్లు, దేవనకొండ, చిప్పగిరి మండలాలు రోజు వారీ లక్ష్యంలో భాగంగా మంగళవారం కేవలం 60శాతం మందికి మాత్రమే పనులు కల్పించారని కలెక్టర్ ఎంపిడిఓలను ప్రశ్నించారు. ఏప్రిల్ నెలలో ఇప్పటివరకు పని దినాలు కల్పించడంలో భాగంగా మద్దికెర మండలం 21శాతం లక్ష్యం సాధిస్తే, నందవరం, గోనెగండ్ల, హోలహర్వి,ఆస్పరి మండలాలు 7శాతంలోపు లక్ష్యాలు మాత్రమే సాధించడం ఏంటి అని ఆయా మండలాల ఎంపీడీవోలను ప్రశ్నించారు. వెనుకబ డిన మండలాల ఎంపిడిఓలు, ఏపీఓలతో మాట్లాడి పనులలో పురోగతి తీసుకొని రావాలని, వచ్చే వారానికి కూడా ఇదేవిధంగా పురోగతి ఉన్నట్లయితే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు. జిల్లాలో 8వేల 500 ఫార్మ్ పాండ్‌లను జూన్ లోపు పూర్తి చేయాలని ఆదేశిం చారు. పశువుల నీటి తొట్టె నిర్మాణాలకు సంబంధించి అన్ని మండలాల్లో ఎక్కువ శాతం గ్రౌండ్ అయ్యాయని, త్వరితగతిన వీటిని పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హౌసింగ్‌కి సంబంధించి ఏప్రిల్ 19, 2025 నుండి జూన్ 1వతేది వరకు 11వేలకు పైగా ఇళ్ల నిర్మాణాలు లక్ష్యం కాగా, అందులో 5వేల 700 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశామని పెండింగ్‌లో ఉన్న 5900 ఇళ్ల నిర్మాణాలు కూడా జూన్ 1వ తేది నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డ్వామా పిడి వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

పనులు కల్పించారు.. వేతనాలు మరిచారు

విశాలాంధ్ర - తుగ్గలి : మండలంలోని కూలీలు వలసలు వెళ్లకుండా ఉండేందుకు వలసల నివారణకై కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను ప్రవేశపెట్టిందని అయితే మండలంలోని కూలీలు కొంతమంది వలసలు వెళ్లకుండా ఉపాది పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని వలసలు నివారించడానికి పనులైతే కల్పించారు. కానీ చేసిన పనులకు వేతనాలు వేయడం మరిచిపోయారని మండల కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మంగళవారం సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్ అధికారులపై మండిపడ్డారు. గత మూడు నెలలనుండి చేసిన పనులకు డబ్బులు రాకపోవడంతో కుటుంబ పోషణ బారమవుతుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు ఇవ్వడంలో చూపించే ఉత్సాహం అమలు చేయడంలో ఎందుకు ఉత్సాహం చూపించరు అని అన్నారు. జాతీయ ఉపాది హామీ పథకం ఉన్నతాధికారులు సైతం వేతనాలు చెల్లించే విషయంలో వెనక పడ్డారని అధికారులపై కూలీలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారన్నారు. వేతనాలు వేయడంలో జాప్యం జరుగుతుందనే కూలీలు అధికారులపై నమ్మకం లేకనే వలసబాట పట్టవలసి వస్తుందని అన్నారు. వలసల నివారించండి ఉపాది పనులు కల్పించండి అని చెప్పే అధికారులు వేతనాలు చెల్లించడంలో ఎందుకు జాప్యం జరుగుతుందో చెప్పగలరన్నారు.కూలీలు చేసిన పనికి వేతనాలు చెల్లించాలని వేతనాలు చెల్లించడంలో ఇలాగే ఆలస్యం జరుగుతే కూలీలు ఉపాధి పనులు వదిలేసి తిరిగి వలసలు వెళ్లాల్సి వస్తుందని అందుకు అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

మేడే వేడుకలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కోడుమూరు : ప్రపంచ కార్మిక దినోత్సవమైన 139వ మేడే వేడుకలను వచ్చే నెల ఒకటో తేదీన జయప్రదం చేయాలని కార్మిక నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఏఐటీయుసీ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షుడు గద్దం నాగరాజు అధ్యక్షతన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఏఐటీయుసీ తాలూకా కార్యదర్శి మద్దూరు చిన్న రాముడు,సిపిఐ మండల కార్యదర్శి బి.రాజు,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు,హమాలి సంఘం నాయకులు సుంకన్న, బజారి, విశ్వనాథ్ తదితరులు హాజరయ్యారు. మేడే రోజున కోడుమూరు పట్టణంలోని 10కూడళ్ళల్లో కార్మికుల జెండా అయినా ఎర్రజెండాను ఆవిష్కరించనున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమాలకు కార్మికులంతా ఏకమై పెద్దఎత్తున హాజరుకావాలని కార్మిక నాయకులు కోరారు. ఈ సమావేశంలో కార్మిక నాయకులు ఆటో భాష,చిన్న,రమేష్ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చెడిపోయిన బోరుకు మరమ్మతులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని ముచ్చిగిరి గ్రామంలో చెడిపోయిన చేతిపంపుకు గ్రామ సర్పంచ్ హనుమంతు ఆధ్వర్యంలో మెకానిక్ పౌలయ్య మంగళవారం మరమ్మతులు చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కొత్త పరికరాలను వేసి మరమ్మతులు చేశారు. గ్రామ ప్రజలకు రక్షిత మంచి నీటిని సరఫరా చేయడమే తన ధ్యేయం అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనయే లక్ష్యంగాపని చేస్తానని సర్పంచ్ స్పష్టం చేశారు.

ఇన్స్యూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ : కెనరా బ్యాంక్‌లో ఖాతా కలిగిన వినియోగదారులు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, ప్రమాద జీవిత భీమా పథకాల ద్వారా ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ అధికారి రాఘవేంద్ర, తెదేపా నాయకులు రఘుశేఖర్,రాజశేఖర్‌లు ఖాతాదారులకు సూచించారు. మంగళవారం మండలంలోని నలకదొడ్డిలో ఇటీవల సహజ మరణం చెందిన వడ్డే రామాంజినేయులు కుటుంబానికి ఇన్స్యూరెన్స్ పథకం కింద మంజూరైన రెండు లక్షల రూపాయలను అందజేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే పథకాలను ప్రవేశ పెట్టిందని, కనీస రుసుము రూ.456 లను చెల్లించి సంవత్సర కాలానికిపై ఇన్స్యూరెన్స్‌లను లబ్ది పొందాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినా, సహజ మరణం చెందినా వారి కుటుంబానికి ప్రభుత్వం రెండులక్షల రూపాయలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దివ్యశ్రీ, డిజిటల్ అసిస్టెంట్ రోషన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కర్నూలు రేంజ్ పోలీసులకు క్రీడా పోటీలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పోలీసు క్రీడా పోటీలు జరగనున్నాయి. ఆయా రేంజ్ లనుండి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీసులను రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయనున్నారు. కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ల ఆధ్వర్యంలో ఈ క్రీడల పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న పోలీసు సిబ్బందికి అవకాశం కల్పించారు. ఈ సంధర్భంగా కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాల రేంజ్ పోలీసులకు కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో క్రీడల పోటీలు జరుగుతున్నాయి. ఈ క్రీడల పోటీల ఎంపిక 3రోజుల పాటు జరగనున్నాయి. ఫుట్ బాల్,వాలీబాల్, కబడ్డీ, హ్యాండ్ బాల్, షటిల్, రన్నింగ్, లాంగ్ జంప్, హైజంప్, షాట్ పుట్, క్రికెట్, బాస్కెట్ బాల్ వంటి వివిధ క్రీడలలో పోటీలు నిర్వహిస్తున్నారు. పోలీసు సిబ్బందికి క్రీడలు మరియు వ్యాయామం చాలా అవసరం, ఇది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని కర్నూలు ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడతారని తెలిపారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ : ఈనెల 26, 27, 28 తేదీలలో కడప నగరంలో జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ పిలుపునిచ్చారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో కళాశాల విద్యార్థులతో కలిసి శిక్షణ తరగతులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షులు మా భాష, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి

విశాలాంధ్ర - చిప్పగిరి : నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు మండల పరిధిలోని పెద్దహోతూరు గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చిప్పగిరి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఆస్పరి మండల పరిధిలోని ముత్తుకూరు గ్రామానికి చెందిన వడ్డే ఈరన్న కూతురు శ్రావణి 9వ తరగతి విద్యను అభ్యసిస్తుంది. విద్యా సంవత్సరం పూర్తి కావడంతో శ్రావణి ని సొంత గ్రామమైన ముత్తుకూరుకు తీసుకెళ్లేందుకు తండ్రి వడ్డే ఈరన్న పాఠశాలకు చేరుకొని పాఠశాల నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ఆలూరు సమీపంలోని పెద్ద హోతూరు గ్రామము వద్ద మృత్యువు రూపంలోలారీ ద్విచక్ర వాహనమును ఢీకొనడంతో వడ్డేఈరన్న, శ్రావణి అక్కడక్కడే మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయురాలు, తోటి విద్యార్థినీలలో విషాద ఛాయలు అలుముకొని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ సంఘటన చూపర్లను కంటతడి పెట్టించింది.

పనికి వెళ్ళి ఇద్దరు మృతి..





విశాలాంధ్ర-గూడూరు: చేతి కష్టాన్ని నమ్ముకుని రోజు పనులకు వెళ్లి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ జీవనం కొనసాగిస్తున్న ఇద్దరి వ్యక్తులను విధి కుట్టింది. పోలీసులు, కుటుంబ సభ్యులు వివరాలు ప్రకారం గూడూరు పట్టణంలోని పడమర బీసీ కాలనికి చెందిన తలారి గోకారి కుమారుడు మధు(25), ఎస్సీ కాలనికి చెందిన కాకి సోమన్న అనే భవన నిర్మాణ కార్మికులు కూలి పనుల నిమిత్తం కొత్త బస్టాండ్ సమీపంలోని ఓ ఇంటి నిర్మాణానికి పునాదులు తీసేందుకు వెళ్లారు. మంగళవారం పనులు చేస్తుండగా పక్కనున్న దుకాణం గోడ మట్టి పెల్లలు కూలి మీద పడడంతో ఇద్దరు మట్టిలో కూరుకు పోయారు. స్థానికులు జెసిబి సహాయంతో బయటికి తీయగా ఒకరు అక్కడ మృతి చెందారని మరొకరు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా విశ్వభారతి ఆసుపత్రికి తరలించారు.అప్పటికే మృతి చెందినట్లు స్థానిక వైద్యులు నిర్ధారించారు. మృతి చెందిన బోయ మధుకు భార్య ఉన్నారని, కాకి సోమన్నకు భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నిరయ్యారు. మృతిని కుటుంబుల ఫిర్యాదు మేరకు ఎస్సై తిమ్మయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

Adoni municipality
e-procurement tender notice
Roc.No 05/2025-26-E1 Dated: 22-04-2025.
Invite tender Notice Under Genaral Funds
Down loding Start Date and Time : 23-04-2025@ 10.00AM
Down loding Start Date and Time : 12-05-2025@ 3.00PM
For forther details the tenderer may visit e-procurement platform on www.tender.apeprocurement.gov.in or Cell No.9849905859
Comissoner
Adoni Municipality,

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బధవారం 23, ఏప్రిల్ 2025

బెల్టు షాపులపై చర్యలెందుకు తీసుకోవడం లేదు

ఇష్టపడి చదవండి.. ర్యాంకులు సాధించండి

విశాలాంధ్ర - కోడుమూరు : చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే మంచి మార్కులు ర్యాంక్ లు వస్తాయని మండల విద్యాధికారి-2 తైమూర్ భాషా అన్నారు. మంగళ వారం పట్టణంలోని న్యూ విశ్వ వాణి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు జరిగిన అకాడమీ ర్యాంక్ల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఏ రంగంలో నైనా రాణించాలంటే వాటిపై ఇష్టం పెంచుకోవాలన్నారు. చదువుపై ఇష్టం పెంచుకుంటే తలెత్తేలా ముందుకు సాగుతారాన్నారు. అలాగే విద్యాసంవత్సరం చివరిలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత బయటకు తియొచ్చనన్నారు. అనంతరం విద్యార్థులకు ర్యాంక్లను ఆయన ప్రధానం చేశారు.అనంతరం డాక్టర్ గౌతమ్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి చదువుపై ఇష్టం పెంచుకోవాలాన్నారు. ప్రతి సంవత్సరం స్కూల్ మేనేజ్మెంట్ వారు ఇలాంటి కార్యక్రమాలు చేయడం తో విద్యార్థుల్లో పోటీ తత్వం పెరుగుందన్నారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ ఖలీల్,గిడ్డయ్య,శ్రీనివాసులు ఉపాధ్యాయులు రబియా,కల్పన, హరిత,భాగ్యలక్ష్మి,,భారతి,రెహానాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు
పోలీసులపై ఎమ్మెల్యే కోట్ల సూర్య ఆగ్రహం

విశాలాంధ్ర - కోడుమూరు : లద్దగిరి గ్రామంలో లెక్కలేనన్ని బెల్ట్ షాపులు వెలిశాయి, విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. బెల్ట్ షాపులపై మీరు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అంటూ డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లద్దగిరి గ్రామానికి ఉన్న పేరు,ప్రతిష్టలను దెబ్బతీస్తున్నారని వారిపై ఆయన ఘాటుగా మండిపడ్డారు. మంగళవారం ఉదయం కోడుమూరు చేరుకున్న డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి పట్టణంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బి భాగ్యరత్న తోపాటు స్థానిక టిడిపి నాయకులతో సమావేశమై గ్రామంలోని పలు సమస్యలపై కాసేపు చర్చించారు. ఈ క్రమంలో కోట్ల సూర్య స్థానిక టిడిపి నాయకులు మధుసూదన్ రెడ్డితో కోడుమూరు కొత్త ఎస్సై డి.ఎర్రిస్వామి ఉన్నారా..ఇక్కడికి వచ్చారా.. లోపలికి రమ్మనండి అంటూ వాకబు చేశారు. దీంతో అప్పటికే గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బయటనే ఉన్న హెడ్ కానిస్టేబుల్ మహబూబ్ బాషా డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యను కలిసి, ఎస్సై ప్రస్తుతం రోడ్డు ప్రమాదం ఘటనపై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారని తెలిపారు. సరే లద్దగిరి మా సొంత గ్రామంలో బెల్ట్ షాపులు పెడితే పోలీసులు మీరేం చేస్తున్నారు. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతుంటే మీరేం చర్యలు తీసుకోరా అంటూ మండిపడ్డారు. విచ్చలవిడిగా దొరుకుతున్న మద్యం వల్ల గ్రామంలోని యువకుల తోపాటు చాలామంది వ్యక్తులు మద్యానికి బానిసలై, పరిస్థితులు పలు రకాల గొడవలకు దారితీస్తున్నాయన్నారు. అంతేకాకుండా తాగుబోతులు మద్యం మైకంలో అడవిలోని జంతువులను సైతం వదిలిపెట్టట్లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు గ్రామంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా, అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా పెంచి, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక టిడిపినాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఘనంగా 'స్వర' మహోత్సవం

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ :స్థానిక లక్ష్మీపురం సమీపంలోని రిడ్జ్ పాఠశాలలో నేడు 'స్వర' మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య, 9ఏ బాలికల బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ జోబి ఫిలిప్ విచ్చేయనున్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆహ్వానితులుగా వచ్చి జయప్రదం చేయాలని పాఠశాల సీ.ఈ.ఓ గోపీనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కో- సీ.ఈ.ఓ సౌమ్య గోపీనాథ్, డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపల్ రాజ్ కమల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో 13వ వార్డు బంగారు పేటలో జరుగుతున్న సిసి రహదారి నిర్మాణ పనులను నగరపాలక యస్ఈ రాజశేఖర్ సోమవారం పరిశీలించారు. ఆనంద్ థియేటర్ వెనుక భాగంలో కే.సి. కెనాల్ పక్కన, ప్రధాన రహదారి నుండి కేవిఆర్ కళాశాల సమీపం వరకు రూ.40 లక్షల వ్యయంతో ఈ రహదారి నిర్మాణం చేపట్టారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈ సత్యనారాయణ, డిఈఈ క్రిష్ణలత, ట్రైనీ ఏఈ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్‌కు లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ వారు కర్నూలు బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యస్.నాగస్వామి నాయక్ సేవా రంగంలో అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డును ప్రదానం చేశారు. మంగళవారం నాడు యస్. ఏపి క్యాంప్‌లోని సిఆర్ ఆర్ యమ్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ రాయపాటి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రిన్సిపల్ లయన్ డాక్టర్ యస్ నాగస్వామి అందుకున్నారు. అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రెడ్డి, డిఎస్ పి.మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది ప్రిన్సిపల్ ను అభినందించారు.

పదవి విరమణ ఉద్యోగంలో ఒక భాగం

విశాలాంధ్ర - బనగానపల్లె : ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అన్నది ఉద్యగంలో ఒక భాగమని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టిడిపి పార్టీ వాణిజ్య విభాగాల నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. మంగళవారం నాడు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాలి బాలగంగాధర్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టంగుటూరి శీనయ్య హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంఈవోలు, ఉపాధ్యాయులు విశ్రాంత ఎంఈఓ పక్కిరా రెడ్డి, శ్రీధర్ రావు, టీచర్ నాగరాజు, సత్య ప్రకాష్, ప్రతాప్, సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, ఉపాధ్యాయులు కే శ్రీనివాస్ రెడ్డి, శివ నాగేశ్వరరావు, రామ్మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణమ్మ, ఫిర్దోస్, నీలిమ, శ్రీరాములు, లలితమ్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు కూల్చివేత

విశాలాంధ్ర - బనగానపల్లె : అక్రమ కట్టడాలపై అధికారులు ఉక్కు పాదం మోపారు. మంగళవారం పట్టణంలోని జురెరు వాగు ఆనుకొని అక్రమంగా కట్టుకున్న భవనాలను అధికారులు కూల్చి వేశారు. తాహసిల్దార్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను చెరువులను ఆక్రమించి అక్రమ కట్టడాలను నిర్మిస్తే తప్పక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చేనేత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండ

విశాలాంధ్ర - బనగానపల్లె : చేనేత కుటుంబాలకు కుటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని నందివర్గంలో చేనేత కార్మికులకు క్లస్టర్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా తొలి విడతలో మంజూరైన చేనేత మగ్గాలు, పవర్ లూమ్స్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 75 మందికి 28 లక్షలు విలువ చేసే చేనేత మగ్గములు పరికరాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కూటమి ప్రభుత్వం చేనేత కుటుంబాలకు 200ల యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తున్నాని పవర్లూమ్ యంత్రాలు ఉపయోగించే చేనేత కుటుంబాలకి 500 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇవ్వడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి సాధ్యం అయ్యిందన్నారు. నూతనంగా చేనేతల కోసం టెక్స్ టైల్స్ పాలసీని కూడా అమల్లోకి తీసుకొచ్చాంని చేనేతలకు 50 ఏళ్లకే ఫించన్ ను కూటమి ప్రభుత్వం అందజేస్తోందిని చేనేతలకు జీఎస్టీ మినహాయింపు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ స్థాపన నుంచి చేనేత కార్మికులతో అనుబంధం ఉందని గుర్తు చేశారు. అనంతరం చేనేత శాఖ మంత్రి సవితమ్మతో ఫోన్లో మాట్లాడి చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు అంబాల రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ఉమామహేశ్వరరావు, పిపి మురళీమోహన్ రెడ్డి, రామలింగారెడ్డి కూటమికార్యకర్తలు,చేనేతకార్మికులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యావ్యవస్థలో గందరగోళం

విశాలాంధ్ర- గడివేముల : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యా వ్యవస్థలో తరచుగా తీసుకొస్తున్న అసంబంధమైన విధానాలతో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు మానపాటి రవి, ఆవుల మునిస్వామి పేర్కొన్నారు. మంగళవారం గడివేముల మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఏపీటీఎఫ్ సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన 117ఉత్తర్వులను రద్దు చేస్తామని ఉన్నత పాఠశాలలోని మూడు, నాలుగు, ఐదు తరగతులను వెనుకకు తెచ్చి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేస్తామని చెప్పిన ప్రస్తుత ప్రభుత్వం అందుకు భిన్నంగా రాష్ట్రవ్యాప్తంగా 1557ఉన్నత పాఠశాలల్లో ఒకటి నుండి 10వ తరగతి వరకు కొనసాగించాలని నిర్ణయించడం అనేది సరైన విధానం కాదని వారు తీవ్రంగా విమర్శించారు. ప్రాథమిక పాఠశాలల్లో అశాస్త్రమైన పద్ధతిలో ఉపాధ్యాయుల కేటాయింపు జరుగుతుందని, ఉపాధ్యాయ - విద్యార్థి నిష్పత్తిలో ఉన్న లోపాలను సవరించాలని, ప్రతి గ్రామంలో ఒకటి నుండి ఐదు తరగతులతో ప్రాథమిక పాఠశాల ఉండాలని, వీరికి ఎస్జీటీ ఉపాధ్యాయులతో మాత్రమే విద్యాబోధన జరిగే విధంగా చూడాలని అలాగే విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్నారనే కారణంతో ప్రాథమికోన్నత పాఠశాలలను రద్దు చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకుని,సబ్జెక్టు టీచర్లతో విద్యాబోధన కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలల్లో ప్రాథమిక తరగతులను విలీనం చేయడాన్ని విరమించుకోవాలని ఆరు నుండి పది తరగతులు మాత్రమే ఉన్నత పాఠశాలల్లో ఉండాలని అలాగే ఇంగ్లీష్ మీడియంతో పాటుగా తెలుగు, ఉర్దూ, మైనర్ మీడియంలను కూడా కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. జూన్ నెలలో జరిగే డీఎస్సీ పరీక్షను ఆన్లైన్ విధానంలో 30 రోజుల పాటు నియామక పరీక్షను నిర్వహించడం వల్ల శాస్త్రీయత మరియు సప్రమాణత ఉండదని కొంతమంది విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని అలా కాకుండా ఆఫ్ లైన్ లో ఓఎంఆర్ షీట్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు పరీక్షలు నిర్వహించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గడివేముల మండల శాఖ అధ్యక్షులు ఎం. ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల బాలస్వామి, సీనియర్ నాయకులు బి.రాంపుల్లారెడ్డి, పి. మల్లికార్జునయ్య, జి. శ్రీరాములు, మహిళా ప్రతినిధులు యు. కవిత, ఎం. కోమలమ్మ, ఎ.వి. ప్రసన్నలక్ష్మి, బి. చంద్రావతి, ఆదిశేషమ్మ, లక్ష్మీదేవి, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకముపై సమావేశం

విశాలాంధ్ర - పాములపాడు : ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం పై కన్వర్జెన్స్ శాఖతో మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనంలో ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశం చేస్తారు ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో హార్టికల్చర్ ఆఫీసర్ కే చందన, ఏపీవో అలివేలు మంగమ్మ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది పథకం ద్వారా మామిడి,నిమ్మ,సీతాఫలం, దానిమ్మ, సపోటా, జామ, కొబ్బరి, నేరేడు, అంజీర, రేగు, 1ఎకరా నుంచి 5ఎకరాలు మల్లె, గులాబీ, మునగ 0.25 నుండి1 ఎకరా వరకు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ విషయం రైతులకు తెలిపి వారిని చైతన్యపరిచి పండ్లతోటల పెంపకం వల్ల లాభాలు తెలపాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఈసీ గౌస్ టాస్ ఏపీఎంఐపి, ఆయిల్ ఫామ్,అగ్రికల్చర్ అసిస్టెంట్స్,హార్టికల్చర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర - పాములపాడు : ఉపాధి కూలీలు ఉదయం 6గంటలకే పనిలో ఉండాలని కొలతల ప్రకారమే పనిచేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీఓ అలివేలు మంగమ్మ తెలిపారు. మండల పరిధిలోని ఎర్రగూడూరు గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులను వారు పరిశీలించి మస్టర్ వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు పనిలో ఉండాలని, కొలతల ప్రకారం పనులు చేయాలని ఉపాధి కూలీలకు ఆదేశించడం జరిగింది ప్రతి ఒక్కరు కూడా రెండు లీటర్ల నీళ్ళ బాటిల్‌తో వర్క్ సైట్‌కు తెచ్చుకోవాలి నీటిని వేడి కాకుండా నీడలోపెట్టుకోవాలని కూలీలకు సూచించడం జరిగింది.ప్రతి ఒక్కరు తలకు ఎండ తగలకుండా తలకు టవల్ కట్టుకొని పనిచేయాలని ప్రతివేజీసీకరకు 307 రూపాయలు వచ్చేటట్లు కొలతలు ఇవ్వాలని ఎఫ్ టిఏలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ప్రమాదబీమా
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయంపై హర్షం

విశాలాంధ్ర- తుగ్గలి : రాష్ట్రంలోని ఉపాధి కూలీలందరికీ ప్రమాదబీమా చేయించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నిర్ణయించడం పై ఉపాది కూలీలు హర్షం వ్యక్తం చేసినట్లు ఏ.పి.ఓ హేమసుందర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీలు చనిపోయినప్పుడు వారికి బీమా లేకపోవడంతో ఆ కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సాయం అందని పరిస్థితి ఏర్పడిందని అలాంటి కుటుంబాలకు ఆసరాగా నిలిచేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో పనిచేసే 1.20 కోట్ల మంది ఉపాధి కూలీలను ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, రాష్ట్రీయ స్వస్థ బీమా యోజన కిందకు తీసుకురావాలని నిర్ణయించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. మే 1వ తేదీ నాటికి మండల వ్యాప్తంగా కూలీల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని బ్యాంకుల్లో నమోదు చేయించేలా ఫీల్డ్ అసిస్టెంట్లను సన్నద్ధం చేయాలని ఆదేశించారు.ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద ప్రీమియం ఒక వ్యక్తికి రూ.20 చెల్లిస్తే చాలు ఆ వ్యక్తి ప్రమాదంలో చనిపోయిన ప్పుడు రూ.2 లక్షల బీమా లభిస్తుందన్నారు. అదే విధంగా రాష్ట్రీయ స్వస్థ బీమా యోజన కింద రూ.450 ప్రీమియం చెల్లిస్తే పలు రకాల ప్రమాదాలకు బీమా లభిస్తుందన్నారు.ఈ రెండు పథకాల కింద మండల వ్యాప్తంగా ఉపాధి కూలీలను నమోదు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. మే 1వ తేదీకల్లా మండల వ్యాప్తంగా కూలీల నుంచి సంతకాలు తీసుకుని ఫీల్డ్ అసిస్టెంట్లు బ్యాంకుల వద్ద నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు కసరత్తు చేసి జూన్ లోపు నమోదు ప్రక్రియ పూర్తి చేసి ప్రతి ఉపాధి కుటుంబానికి భరోసా కల్పించుటకై నిర్ణయించారన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి

విశాలాంధ్ర - చాగలమర్రి : విద్యార్థును ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటూ ఎంఈఓలు అనురాధ,న్యాంతుల్లా లు తల్లిదండ్రులను కోరారు. మంగళవారం చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ ప్రధాన ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శేషాద్రి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వహించిన ఎన్‌రోల్ మెంట్ డ్రైవ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే ఉజ్వల భవిష్యతు ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈర్యాలీలో ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, విద్యార్తులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన పల్లె చరన్విరెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె : తెలంగాణ రాష్ట్రం ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరచి 468/470 మార్కులు సాధించి సత్తా చాటిన కీ.శే.బిసి బాలతిమ్మారెడ్డి (మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోదరుడు) లక్ష్మీదేవి దంపతుల మనువరాలు చరన్విరెడ్డి. చరన్విరెడ్డిని అభినందించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి.

ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమం

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలోని కోటా వీధిలోని వీరభద్ర స్వామి దేవస్థానం నందు తీ తీ దే ధార్మిక కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభం కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా నిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూశ్రీమద్రామాయణం కేవలం ఒక ఇతిహాస గ్రంథం మాత్రమే కాదని ఒక సామాజిక, రాజకీయ సాంస్కృతిక గ్రంథం అన్నారు, ఇది భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం అని ప్రపంచంలోని అన్ని వర్గాల ప్రజలను ప్రభావితం చేస్తూనే ఉంటుందని తెలియజేశారు. అనంతరం వి. నాగేశ్వర రెడ్డి చేసిన ధార్మిక ప్రవచనం భక్తాలను అలరించినది. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, అర్చకులు గురు బసయ్య, మంజునాథ, ఆలయ కమిటీ అధ్యక్షులు సాహూరు శంకరప్ప, మహిళా మండలి అధ్యక్షులు, పార్వతమ్మ , మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లూరు లక్ష్మి, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సోమిశెట్టి లత, శెట్టి గిరిజ, శెట్టి రేణుక, రాధా, మల్లేశ్వరమ్మ, అనూష, సౌజన్య, జగదీశ్వరి, సతీదేవి, రజిని, సుగుణ, సాపూరి సుధాకర్, గంగప్ప, కాళ్ళూరి శివప్రసాద్, శెట్టి పెద్ద వీరన్న, సాంబశివప్ప, శెట్టి విజయశంకర్, శెట్టి సుధాకర్, శెట్టి రవీంద్ర ప్రసాద్, సపూరి రవికుమార్, భాగవత సమాజం సభ్యులు జయరాం రెడ్డి, పెద్ద నాగలక్ష్మయ్య, ఎల్. రామ లక్ష్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.